



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 21, ఫిబ్రవరి 2024

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం




# అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు చేరాలి

- జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు
- సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు కూనంనేని, రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు.





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులలో అర్హులైన అందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు తెలిపారు.


2 లో..


## పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలి

-ఎస్పీ రోహిత్ రాజు

-జిల్లా నుండి 75 మంది ప్రాథమిక శిక్షణ కొరకు ట్రైనింగ్ సెంటర్లకు తరలింపు




2 లో..


## లేక్ వ్యూ చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




4 లో..


## కస్తూరిబా ఆశ్రమ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



-విద్యార్థుల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు


2 లో..


## సీఎం రిలీఫ్ ఫండ్ సమస్య పరిష్కారానికి కృషి




2 లో..


- లబ్ధిదారుల దరఖాస్తుల జాప్యంపై సీఎం సానుకూలంగా స్పందించాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) - సీఎం రిలీఫ్ ఫండ్ దకఖాస్తుల సమర్పణలో జరిగిన జాప్యంపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రతి లబ్ధిదారునికి రిలీఫ్ ఫండ్ మంజూరి చేయాలనీ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు.

## కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి




4 లో..


## పంచాయతీ కార్మికుల జీతాల కోసం ఎదురుచూపులు

-సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పున్నంచంద్




4 లో..

# పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండాలి





కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్) – పోలీస్ శాఖలో పనిచేయాల్సిన ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండాలని అందుకోసమే ప్రతి ఒక్కరికీ ముందుగా క్రమశిక్షణతో కూడిన శిక్షణను అందించడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ అభ్యర్థుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అన్ని పరీక్షలలో ఉత్తీర్ణులై జిల్లా నుండి ఎంపికైన 75 మంది అభ్యర్థులను మంగళవారం 09 నెలల ప్రాథమిక శిక్షణ నిమిత్తం ట్రైనింగ్ సెంటర్లకు పంపడమైనదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో సివిల్ కానిస్టేబుల్ పురుషులు 27 మందిని సైబరాబాద్ (సిటిసి ) ట్రైనింగ్ సెంటర్ నకు,సివిల్ మహిళలు 18 మందిని పిటిసి వరంగల్ నకు,అర్మడ్ రిజర్వ్ కానిస్టేబుల్స్ పురుషులు 22 మందిని మొదటి బెటాలియన్,యూసుఫ్ గూడలో, ఏఆర్ మహిళలు 08 మందిని, టి ఎస్ పి ఏ ట్రైనింగ్ సెంటర్లకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వీరిని జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ నుండి ప్రత్యేక వాహనాలలో ఆయా ట్రైనింగ్ సెంటర్లకు శిక్షణ కొరకు పంపడం జరిగిందని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేయటానికి అర్హత సాధించిన అభ్యర్థులు అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రత్యక్షంగా ప్రజలకు సేవలు అందించడంలో పోలీసుల పాత్ర చాలా కీలకమని అన్నారు.శారీరకంగా దృడంగా తయారయ్యేందుకు, ఇతర శిక్షణా తరగతులలో అందరూ మంచి ప్రావీణ్యాన్ని సాధించి విజయవంతంగా తమ శిక్షణను పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఇందులో భాగంగానే శిక్షణ నిమిత్తం ఆయా ట్రైనింగ్ సెంటర్లకు వెళ్లే జిల్లా అభ్యర్థులందరూ ఉత్సాహంగా,మంచి ప్రతిభతో, క్రమశిక్షణతో శిక్షణను పూర్తి చేసుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు,అడ్మిన్ ఆర్ఐ రవి, ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారికీ సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు చేపట్టాలి





మంగళవారం జడ్పీ కార్యాలయంలో వ్యవసాయం, వైద్య, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా స్త్రీ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖలపై నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలలో రెండు గ్యారెంటీలు అమలు అయ్యాయని, సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలపై లోతుగా విశ్లేషణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. తీసుకున్న చర్యలపై సభ్యులకు నివేదికల ప్రతులను అందజేయాలని పేర్కొన్నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి మాతా శిశు ఆసుపత్రి కొత్తగూడెం నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలోని బెడ్స్ పై దుప్పట్లు విధిగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యశాఖ అధికారులను కోరారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. ప్రస్తుతం ఉన్న జడ్పీ కార్యాలయం చాలా పాతబడినదని నూతనంగా జడ్పీ కార్యాలయం విశాలంగా నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంప వలసినదిగా కోరారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. వచ్చే ఎండాకాలంలో గ్రామీణ ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వం వారు ఇంటి నంబర్లు కేటాయించవలసిందిగా కోరారు. జిల్లాలో 1/70 యాక్ట్ అమలులో ఉన్నందున ఇల్లు నిర్మించుకొని ఉన్నవారికి ఇంటి నెంబర్లు కేటాయించడం జరగలేదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించుచున్న కొన్ని భవనాలు శిధిలావస్థకు చేరాయని, వాటికి రిపేరు, వీలున్న చోట నూతన భవనాలు నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సిందిగా కోరారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు మాట్లాడుతూ చాలావరకు ప్రజా ప్రతినిధుల సమస్యలు విన్నామని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సత్వరంగా పరిష్కారాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నుండి అధిక నిధులు తెప్పించి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సమావేశం లో లేవనెత్తిన సమస్యలకు పూర్తి విధంగా సమాచారం ఇవ్వలేకపోయామని, అధికారుల బదిలీల వల్ల వీలుపడలేదని, వచ్చే సమావేశము కల్లా అన్ని సమస్యలుపరిష్కరిస్తామని, ముఖ్యంగా జాబ్ కార్డ్స్,మస్టర్ రోల్స్ వేయడం, అంగన్వాడీ పాఠశాలల సమస్యల గురించి తనిఖీ చేసి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ అందజేస్తామని తెలిపారు. కలెక్టర్ దగ్గర ఉన్న యాస్పిరేషన్స్ నిధుల నుండి పాఠశాలలకు,అంగన్వాడీలకు, ఆస్పత్రులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఎండాకాలంలో గ్రామీణ ప్రజలకు మంచినీటి సరఫరా కొరకు కలెక్టర్ పరిధిలో నిధులు లేకపోయినా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు తెప్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం అభివృద్ధి పనులకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ విద్యాచందన, జడ్పిటిసిలు, ఎంపీపీలు జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## కస్తూరిబా ఆశ్రమ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



–విద్యార్థుల పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల కేంద్రంలోనీ కస్తూరిబా బాలికల ఆశ్రమపాఠశాలను నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను మధ్యాన్న భోజన పథకం గూర్చి అడిగి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థినిలు నాణ్యతలేమి లోపం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రధానంగా పాఠశాలలో విద్యుత్ సమస్య కారణంగా తమ చదువులకు ఆటంకం ఏర్పడుతుందని వెంటనే ఈ సమస్యపై స్పందించాలని ఎమ్మెల్యేను వేడుకున్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో గల మరుగుదొడ్లు, కిచెన్ షెడ్డు, పాఠశాల ఆవరణను పరిశీలించి, నిరంతరం విద్యుత్ సరఫరా చేసే విధంగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మండల విద్యుత్ ఏఈ హట్కర్ దేవా ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యపోషణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూను పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ ,పీ.డీ.ఎస్.యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, టేకులపల్లి మాజీ సర్పంచ్ బోడా సరిత, మండల నాయకులు అజ్మీరా శివ, భూక్యా సర్దార్, రావూరి సతీష్, బొడ్డు అశోక్, రేఖా శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ సమస్య పరిష్కారానికి కృషి

మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో లబ్ధిదారుల నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు స్వీకరించిన అనంతరం అయన మాట్లాడుతూ రోగులు ఆస్పత్రి నుంచి డీఛార్జి అయిన తర్వాత ఆరు నెలలలోపు రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ఉందని, చాలా మంది సకాలంలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఎన్నికల కోడ్ దృష్ట్యా స్వీకరణ నిలిచిపోవడంతో ఆరునెలల గడువు ముగిసిపోయిందని అన్నారు. ఒక్క కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుమారు ఐదు వందల మందికి పైగా లబ్ధిదారులు ఆరునెలల నిబంధన మూలంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది లబ్దిదారులకు ఈ సమస్య ఏర్పడిందని, దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఆరునెలల నిబంధన తొలగించి ప్రతి దరఖాస్తును పరిగణలోకి తీసుకొని రిలీఫ్ ఫండ్ మంజూరు వైద్య ఖర్చులతో అప్పులఊబిలో కూరుకుపోయిన పేద, మధ్యతరగతి వర్గాలను ఆదుకోవాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



# నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి సాధనలో ముందు నిలిచిన ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి

**-44 రోజుల ముందే యాజమాన్య లక్ష్యాన్ని అధిగమించిన గని**









ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- బొగ్గు ఉత్పత్తిలో 2023-24 వార్షిక లక్ష్యాన్ని అధిగమించిన ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి సింగరేణిలోనే ఆదర్శంగా నిలిచింది. గత కొన్ని సంవత్సరాలుగా యజమాన్యం ఇచ్చిన వార్షిక లక్ష్యాన్ని గడుపులోపే సాధించి ఉత్పత్తి సాధనలో ముందు వరుసలో నిలుస్తుంటూ వచ్చింది. జెకె 5 ఉపరితల గనిలో మొత్తం 229 మంది ఉద్యోగులు తమ విధులను నిర్వర్తిస్తు, భద్రతతో కూడిన ఉత్పత్తి కోసం కలిసికట్టుగా ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకుంటూ ముందుకు సాగుతున్నారు. 23- 24 ఆర్థిక సంవత్సరంలో 44 రోజుల ముందుగానే నిర్దేశిత ఒక మిలియన్ టన్ను లక్ష్యాన్ని సాధించడంతోపాటు 14% ఉత్పత్తిలో ముందుకు దూసుకు వెళ్తున్నది. అదేవిధంగా గత ఆర్థిక సంవత్సరం 2022 - 23లో నిర్దేశిత 14.5 లక్షల టన్నులకు గాను 18.7 లక్షల టన్నులను ఉత్పత్తి చేసింది. గత సంవత్సరం 63 రోజుల ముందుగానే జెకె 5 నిర్దేశిత వార్షిక లక్ష్యాన్ని అధిగమించింది.

-లక్ష్యాన్ని ముందుగానే సాధించడంఇల్లందు ఏరియా ప్రత్యేకత... జిఎం జాన్ ఆనంద్

ఇల్లందు ఏరియాలోని అన్ని గనుల్లో ఉద్యోగులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ముందుకు సాగడంతో నిర్దేశిత లక్ష్యం సాధించడం సులభతరం అవుతుందని, ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పేర్కొన్నారు. ఇలా ఏరియాలో 44 రోజుల ముందే లక్ష్యాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెకె 5 ఓపెన్ కాస్ట్ ఏరియాకే వెన్నుముకగా నిలుస్తుందని, లక్ష్యసాధనలో నిమగ్నమై ఉన్న ఉద్యోగులు ఒక ప్రణాళిక బద్ధం ప్రకారం ముందుకు సాగిపోవడం హర్షనీయమని అన్నారు. లక్ష సాధన లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉత్పత్తిని సాధించడంలో ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘ నాయకులు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఒకే కుటుంబం ... ఒకే లక్ష్యం .... ఒకే గమ్యం అను నినాదంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగుతున్నామని వార్షిక లక్ష్యం సాధన కోసం కృషి చేసిన అధికారులకు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.

**-కార్మికుల సమిష్టి కృషి ఫలితంగానే ఉత్పత్తి లక్ష్యం నెరవేరింది.... బొల్లం వెంకటేశ్వర్లు**

జెకె 5 ఓసి లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ కలిసికట్టుగా కష్టపడుతూ ముందుకు సాగడంతోనే ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించామని ప్రాజెక్టు మేనేజర్ బొల్లం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జీకే ఓ సి ఫైవ్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**-ముందస్తు ప్రణాళిక ముఖ్యం..... పులి పూర్ణచందర్**

ఏ పని చేసే ముందైనా ఒక ప్రణాళికను తయారు చేసుకోవడం ఎంతైనా అవసరమని, గనిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ యజమాన్యం రూపొందించిన ప్రణాళిక ప్రకారం పనిచేయడంతో సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాన్ని 44 రోజుల ముందుగానే సాధించడం జరగడం సంతోషకరమని గని మేనేజర్ పూర్ణచందర్ అన్నారు.

# నలుగురు బంగ్లాదేశీయులను అరెస్ట్

**-అక్రమంగా భారతదేశంలోకి చొరబాటు**

**-నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించిన బంగ్లాదేశీయులు**

**-అరెస్ట్ చేసి జైలుకు పంపిన కొత్తగూడెం 3టౌన్ పోలీసులు**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించిన అక్రమంగా భారతదేశంలోకి చొరబడ్డ బంగ్లాదేశీయులను సోమవారం కొత్తగూడెం 3టౌన్ పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 19న మధ్యాహ్నం 1.00 గంట సమయంలో కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సఫాయి బస్తీ లో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం 3టౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా వారు బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధ్రువ పత్రాలను సృష్టించుకుని ఎవరికి అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని 3టౌన్ సిఐ మురళి వెల్లడించారు. పట్టుబడ్డ వారిలో మహమ్మద్ ఆజాద్, మొహమ్మద్ రాబిన్ మియా, మహమ్మద్ అలామిన్ హొసైన్, మహమ్మద్ మోహిన్ ల వద్ద నుండి నకిలీ ధ్రువ పత్రాలను, బ్యాంకు పాస్ బుక్కులను, ఏటీఎం కార్డులు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని యు/ఎస్.ఐపిసి 420,468,471, సెక్షన్ 14ఏ(బి) ఆఫ్ ఆక్ట్ 1946 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ మురళి వెల్లడించారు. ఈ విధంగా ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# డిసిసిబి చైర్మన్ దొండపాటి కి శుభాకాంక్షలు తెలిపిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - నూతనంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డిసిసిబి ) చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న దొండపాటి వెంకటేశ్వరావు కు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని డిసిసిబి ప్రధాన కార్యాలయంలో దొండపాటిని కలిసి కొత్వాల అభినందనలు తెలిపారు. శాలువా, బొకే లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, బయ్యారం కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పాల్వంచ మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల పై పోలీసు దాడులను నిలిపివేయాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - బయ్యారం ఏజెన్సీలోని గ్రామాలపై పోలీసుల దాడులను, ఏజెన్సీలో కూంబింగ్ లను వెంటనే నిలిపివేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు నోముల భానుచందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొండన్న, సనప పొమ్మయ్య, తొగరు కొమరయ్యతో సహా అరెస్టు చేసిన వారందరినీ విడుదల చేయాలని, ఈనెల 14వ తేదీన సీపీఐ (ఎమ్మెల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ తో పాటు నలుగురిని అరెస్టు చేసిన పోలీసులు ఆ తర్వాత నుండి వందలాది మందితో ఏజెన్సీలో కూంబింగ్ నిర్వహిస్తూ, గ్రామాలపై దాడులు చేస్తూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. పూసపల్లి కుట్రకేసును,అక్రమ అరెస్టులు,కూంబింగ్ లను నిరసిస్తూ బయ్యారంలో బైక్ ర్యాలీ, బస్టాండ్ సెంటర్ లో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, లక్ష్మణ్, జార్జి, పాపారావు, కిరణ్, బన్సీ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఓవర్సీస్ పథకానికి మైనార్టీలు దరఖాస్తు చేసుకోండి

**-మైనారిటీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా**



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మైనారిటీ విద్యార్థుల కొరకు మైనారిటీ సంక్షేమ శాఖ ద్వార అందిస్తున్న సీఎం ఓవర్సీస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు యండీ యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ 5 లక్షల లోపు కలిగి, గత ఏడాది 2023 ఆగస్ట్, డిసెంబర్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీ.హెచ్ డి లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మాత్రమే ఈ స్కాలర్ షిప్ పొందడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు మార్చి 20వ తేదీ లోపు సంబంధిత ధృవీకరణ పత్రాలతో వెబ్ సైట్‌లో ఆన్లైన్ చేసి, హార్డ్ కాపీని ఏప్రిల్ 15 లోపు జిల్లా మైనారిటీ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన వారికి రూ 20 లక్షలతో పాటు విమాన చార్జీల నిమిత్తం రూ 60 వేలు కూడా అందిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కొరకు 8520860785 నంబరుకు సంప్రదించాలని అన్నారు.

# పందుల పెంపకం దారులపై చర్యలు తీసుకోవాలి



పాల్వంచ,సూర్య (మేజర్‌న్యూస్)- మండలపరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీ పరిధిలోని సాయి బాబా గుడి, డిగ్రీ కాలేజీ, బ్రహ్మం గారి గుడి మధ్యలో గల ఖాళీ స్థలంలో పందుల సంచారం వీపరీతంగా పెరిగి, వాటి యజమానులకు మంచి రాబడి నీ అందిస్తుంది. వాటి వాళ్ళ ఇతరులు మాత్రం అనేక ఇబ్బందులకు గురి అవ్వుతున్నారు. వాటివల్ల వచ్చే రోగాలు బారిన పడి ఇక్కడ ప్రజలు హాస్పిటల్ పాలు అవ్వుతున్నారు. పక్కనే ఉన్న ఇంద్ర కాలనీ, సాయి బాబా గుడి, ఫంక్షన్ హాల్ ల మురికి కాలువలు ఈ ఖాళీ ప్రదేశం లో ఉండటం వలన పందులకు అవసయోగంగా మారింది. ఇళ్ల మధ్యలో పందులను పెంచకూడదు అనే విషయాన్నీ కూడా పంచాయతీ సిబ్బంది, పాలక వర్గం పట్టించుకోకపోవడం వల్ల దోమలు బెడధతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్య కాలంలో పందులు మృతి చెంది దుర్గంధం వస్తున్న పంచాయతీ, వాళ్ళు కానీ, వాటి తాలుకు యజమానులు కానీ పట్టించుకోకపోవటం వల్ల గత 20రోజులుగా కుళ్ళిన వాసన కు ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవ్వుతున్నారు. ఈ విషయాన్నీ గతంలో సర్పంచ్ లకు, పంచాయతీ సెక్రటరీ కి ఎన్ని సార్లు చెప్పిన అసలు పట్టించుకోక పోవటం వల్ల ఇక్కడ వాళ్ళ ఇబ్బందులు ఎక్కువయ్యాయి. ఈ విషయం పై సెక్రటరీ కి ఎన్ని సార్లు ఫోన్ చేసిన కనీసం ఫోన్ ఎత్తకపోగా వాటి యజమానులకు పిలిసి సమస్య గురించి చర్చించే సమయం కూడా లేనట్లుగా వాళ్ళ వ్యవహారం కనిపిస్తుంది. ఈ విషయం పై సంబంధిత అధికారులు స్పందించకుంటే డిపిఓ , కలెక్టర్ లకు గ్రీవెన్స్ లో కలిసి, సమస్యను వివరించటం జరుగుతుందని ఇక్కడి ప్రజలు అంటున్నారు.

# లేక్ వ్యూ చిల్డ్రన్ పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- రూ 2 కోట్ల 37 లక్షల వ్యయంతో నిర్మించిన చిల్డ్రన్స్ పార్క్**
**ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ప్రారంభానికి నోచుకున్న పార్క్**










ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు మున్సిపల్ పరిధిలోని ఇల్లెందులపాడు చెరువు ప్రక్కనగల ఐదు ఎకరాల సువిశాల స్థలంలో 2007 సంవత్సరంలో టూరిజం మినిస్టర్ గా ఉన్న రేణుక చౌదరి ఇచ్చిన రూ 62 లక్షల నిధులతో ప్రారంభమైన చిల్డ్రన్స్ పార్క్ గత మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ చిల్డ్రన్ పార్కుకు అభివృద్ధి కోసం కోటి 75 లక్షలు మంజూరు చేయగా అన్ని హంగులతో కూడిన లేక్ వ్యూ చిల్డ్రన్ పార్కును మంగళవారం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ ఆహ్లాదమైన వాతావరణంలో చిన్న పిల్లల తో సాయంత్రం సమయం వేల చిల్డ్రన్స్ తో చిల్డ్రన్ పార్క్‌లో గడిపేందుకు తల్లిదండ్రులకు పిల్లలకు లేక్ వ్యూ చిల్డ్రన్ పార్క్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చిల్డ్రన్ పార్కును మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు మరిన్ని నిధులు కేటాయిస్తానని కోరం కనకయ్య హామీ ఇచ్చారు. ఇల్లందు మున్సిపాలిటీ ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకొని నిర్మించిన లేక్ వ్యూ చిల్డ్రన్ పార్కును నేడు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లందు పట్టణానికె తలమానికంగా లేక్ పార్క్ ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నవీన్, మేనేజర్ అంకు షావలి , మున్సిపల్ కౌన్సిలర్లు వాంకుడోత్ తార, వారా రవి, కటకం పద్మావతి , కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజం, తోట లలిత శారద , సామల మాధవి , రేళ్ళ నాగలక్ష్మి , చీమల సుజాత , పాబోలు స్వాతి , పత్తి స్వప్న అంకె పాక నవీన్ కుమార్ కుమ్మరి రవీందర్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ పట్టణ కమిటీ సభ్యులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 5,6 దశల సీఈ ని కలిసిన టిఆర్వికేఎస్ యూనియన్ నాయకులు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – టిఆర్వికేఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ , జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో కేటిపిఎస్ 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావుని కలిసి కేటిపిఎస్ 5,6 దశల రీజినల్ కార్యదర్శిగా నియమింపబడిన మహమ్మద్ సుభానిని పరిచయం చేయడం జరిగినది. చీఫ్ ఇంజనీర్ కి టిఆర్ వి కేఎస్ 2024 సంవత్సర డైరీ,క్యాలెండర్, టేబుల్ క్యాలండర్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేటిపిఎస్ 5,6 దశలలో ఖాళీగా ఉన్న ఓ అండ్ ఎం పోస్టులు భర్తీ చేయాలని, ఆర్టిజన్స్ ప్రొబేషన్ కామెన్సమెంట్, కంప్లీషన్ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన చీఫ్ ఇంజనీర్ సమస్యల పరిష్కారం కొరకు తగు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తదనంతరం టిఆర్ వి కేఎస్ 2024 సంవత్సర డైరీనీ, క్యాలెండర్ ను, టేబుల్ క్యాలెండర్ ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 5,6 దశల రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు కురుమెళ్ళ రవి కుమార్, ఎండి సుబాని, రాష్ట్ర నాయకులు, జెన్ కో నాయకులు, రీజనల్ నాయకులు ,బ్రాంచ్ నాయకులు ,ఆర్టిజన్ నాయకులు, కేటిపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- కస్తూరిబా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలనీ పిడియస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థుల ఆందోళన మంగళవారం నిర్వహించారు. నీళ్ల చారు, దొడ్డు అన్నం నాణ్యత లేని కూరలతో భోజనం చేసి అనారోగ్యం పాలవుతున్న విద్యార్థినీలు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ను కలిసి వినతి పత్రంను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు పిడియస్‌యూ వినతి పత్రం అందజేశారు. టేకులపల్లి కస్తూరిబా గాంధీ కళాశాల ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా ఉంటూ విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెట్టి కళాశాల విషయాలను బయటకు చెప్పొద్దని బెదిరింపులకు గురి చేస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, జిల్లా నాయకులు తరుణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళావతి, కావేరి, శైలు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పొరల నుంచి ఎదిగి వచ్చిన కోడి శ్రీరాములు.

**-న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు.**




ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) -సి.పి .ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు్ కోడి శ్రీరాములు మట్టి పోరల నుంచి ఎదిగి వచ్చిన మంచి కమ్యూనిస్టు నేత అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరు మధు అన్నారు. మంగళవారం మండలంలోని మాణిక్యారం గ్రామం లో కోడి శ్రీరాములు స్థూపం నిర్మాణాన్ని సర్పంచ్ మోకాళ్ళ కృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరుమధు మాట్లాడుతూ 17-02-2024 న రోడ్డు ప్రమాదంలో శ్రీరాములు మృతి చెందాడని మంగళవారం ఆయన జ్ఞాపకార్థంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కుటుంబ సహకారంతో స్థూప నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కోటి శ్రీరాములు జీవితాన్ని అంత ఆకలింపు చేసుకోగల దృక్పథం ,సునితమని ఆయన గొంతులో పాటలై మనసులోని సృజన శక్తిని, వెలికి తీయగల శక్తి రాజకీయాలకు ఎంతగా ఉంటుందో ,కామ్రేడ్ కోడి శ్రీరాములు ఉదాహరణ అని తెలియజేశారు. మనుషులు తమ చైతన్యవంతమైన ఆచరణ ద్వారానే మానవ సమాజాన్ని బాగు చేయగలరనే విశ్వాసం కళాత్మతను ప్రజ్వరిల్లేల చేశాడన్నారు. సమాజంలో నిత్యం పోటెత్తి వచ్చే ప్రతి సమస్యను సున్నితంగా పరిశీలిస్తూ , చర్చిస్తూ విప్లవోద్యమంలో వాటి పరిష్కారం గురించి ఆలోచిస్తూ ఉండేవాడని, ఐక్యతకై కృషి చేసేవాడని, ఇలాంటి ప్రజలు ,విప్లవోద్యమం కోల్పోవడం తీవ్ర నష్టమని, అయినా కోడి శ్రీరాములు ఈ దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన తీరును స్థూపం లో తీర్చిదిద్దుతాం. స్తూపం చూడగానే వర్గ కసిని రగిలించే విధంగా స్థూప నిర్మాణాన్ని రూపొందిస్తామని,అందుకై జరుగుతున్న ఈ స్థూప నిర్మాణంలో , ప్రజలు విప్లవ అభిమానులు ,కళాకారులు భాగస్వాములు కావలసిందిగా పిలుపునిచ్చారు. 29 న మాణిక్యారంలో కోడి శ్రీరాములు స్మారక బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా ప్రజలను పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, యాకన్న, సుర్ణపక నాగేశ్వరరావు, పూనం కోటయ్య, చింత నరసింహారావు , గొగ్గల రాజు, పునేం బుచ్చన్న, కల్తి కోటమ్మ, ఎదలపల్లి సత్యం, బండారి సత్యం, శ్రీరాములు కుటుంబ సభ్యులు, కోడి రవి, కోడి వెంకటేశ్వర్లు, రాజలింగు, కోడి మల్లయ్య, వోరే లింగయ్య . స్థూప స్థలం దాత ఆవుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల జీతాల కోసం ఎదురుచూపులు

**-సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పున్నంచంద్**



బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) - బూర్గంపాడు పంచాయతీ కార్మికులు బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమకాకపోవడంతో మేజర్ పంచాయతీలో స్వీపర్లు, ఇతర సిబ్బంది కళ్లు కాయలు కాచేలా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు డి.పున్నం చంద్ అన్నారు. ప్రతినెలా 5వ తేదీలోగా జమయ్యే డబ్బులు నెలలు గడుస్తున్నా జమకాకపోవడంతో పంచాయతీ స్వీపర్లు నిరాశ చెందుతుందన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20వ తేదీ వచ్చినా నేటికీ వారి ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు 2023 జూలై 6వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీవరకు సమ్మె చేపట్టారని, వీరి ఆందోళనకు రాష్ట్రంలో అప్పటి ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నేతలు సంఘీభావం కూడా తెలిపారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా సమస్యల పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని, ప్రతి కార్మికునికి రూ.5లక్షలు ఇన్సూరెన్స్ చేయిస్తామని ప్రకటించిందని ప్రభుత్వం మారడంతో ఆ హామీలు అమలుకాలేదన్నారు. అయితే కొత్త ప్రభుత్వంలో కూడా సిబ్బందికి వేతనాలు అందక ఇబ్బందులు తప్పడంలేదని పంచాయతీ సిబ్బంది ఆవేదన చెందుతున్నారని, తక్షణమే వేతనాలు 5వ తేదీలోగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మోతే శివాలయంలో వైభవంగా దీపోత్సవం

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని మోతే పట్టీనగర్ గ్రామంలోని శివాలయంలో సోమవారం రాత్రి దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. పరమేశ్వరుని జన్మనక్షత్రం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకుని సహస్ర దీపాలంకరణ సేవను భక్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం 1008 దీపాలు వెలిగించి దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులతో పాటు సమీప గ్రామాల భక్తులు, ఆలయకమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

### అధికారులతో ప్రత్యేక సమావేశం.... ఎంపీపీ మొండెం లలిత

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

వేసవి కాలం దృష్ట్యా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మొండెం లలిత అధికారులకు సూచన చేశారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన పంచాయతీ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. మండల వ్యాప్తంగా వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవి ప్రారంభమైన దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళిక బద్ధంగా మిషన్ భగీరథ నీరు క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలని ఆదేశించారు. అలాగే గత సంవత్సరం నీటి ఎద్దడిని ఎదుర్కొన్న గ్రామాలలో సమస్య పునరావృతం కాకుండా చూడాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో వెంటనే బోర్ల మరమ్మత్తులు, ఫ్లషింగ్



చేయించాలని ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్లు, సెక్రటరీలు, స్థానికంగా ఉండే ఎంపీటీసీలు తగు చర్య తీసుకోవాలన్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ముందస్తు ప్రణాళిక చేపట్టి మంచినీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు త్రాగు నీటిని వృధా కాకుండా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజలతో అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

# భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం

### నూతన కోర్టు భవనాల నిర్మాణం కోసం 24 కోట్ల మంజూరు.

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

మధిరలో కోర్టు భవన సముదాయం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.24 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం విదితమే.ఈమేరకు సోమవారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. గతంలోనే కోర్టు భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా మంజూరు కాలేదు. దీంతో మధిర బార్ అసోసియేషన్ బాధ్యులు పలుమార్లు మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కలిసి సమస్యను వివరించారు. ఇంతలోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన పాత కోర్టు భవన సముదాయంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమంలో న్యాయవాదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజలు కృతజ్ఞత తో ఆయన చిత్రపటానికి ఆలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు నాయకులు మాట్లాడుతూ, మధిర నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా మధిర నియోజక వర్గన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుట కోసం కృషి చేస్తున్న మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు. మధిర పట్టణంలో మెజిస్ట్రేట్ కోర్టు భవనాలు శిథిలావస్థలో ఉన్న వాటిని చూసి నూతన భవనాల సముదాయం కోసం 24 కోట్ల రూపాయలు మంజూరు చేసి వెంటనే భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవడం చాలా ఆనందించదగ్గ విషయమని, ఆయన మధిర నియోజకవర్గంను అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని, రానున్నాకాలంలో మధిర నియోజకవర్గ రాష్ట్రంలోని మోడల్ నియోజకవర్గంగా కావాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మధిర మండలం పట్టణానికి చెందిన వివిధ హోదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ఏలూరి శ్రీనివాసరావు కు ఘన సన్మానం



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీకి జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా ఏలూరి శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్యామ్ ట్రెజరర్ గా ఉపేందర్ రెడ్డి మొత్తము ఏడుగురు నీ ఎన్నికోడము జరిగింది.నూతనముగా ఎన్నికైన రాష్ట్ర కమిటీకి టీజీవో ఖమ్మం జిల్లా తరఫున జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆద్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లోఅసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ హరికిషన్ నయం పాషా సతీష్ సుధారాణి మంజుల విజయలక్ష్మి శారద, ప్రసన్న కుమార్ అశోక్ రెడ్డి, గణేష్, నవీన్ బాబు, బట్టు వెంకన్న, గోపి వెంకయ్య సుబ్రమణ్యం, వీరస్వామి ,కనపర్తి వెంకటేశ్వర్లు ,కే శ్రీనివాసరావు తమ్మిశెట్టి శ్రీనివాసరావు జింక వెంకన్న. మోదుగు వెంకటేశ్వర్లు పుష్పరాజ్ రామకృష్ణ శాస్త్రి శ్రీనివాసరావు టి వెంకటేశ్వర్లు సైదులు ప్రసాద్ డి.డి.సత్యనారాయణ ఆర్.వీరస్వామి నాగేశ్వరావు. హరీష్ సంజీరెడ్డి వెంకటరమణ సుమారుగా 200 మంది గెజిటెడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ డిపార్మెంట్స్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులతో గెజిటెడ్ అధికారులు అందరూ పాల్గొని ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు ఫ్యాడ్స్ పెన్నులు అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:**

వైరా మండలం సిరిపురం కే జి ఉన్నత పాఠశాల నందు గ్రామ వాస్తవ్యులు (గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్)యస్ కె లతీఫ్ ద్వారా ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ మరియు పెన్నులను వైరా సబ్ ఇనస్పెక్టర్ వంశీ క్రిష్ణా బాగ్యరాజ్ చేతుల మీదుగా అందించటం జరిగింది ఈ కార్యక్రమం అనంతరం సబ్ ఇనస్పెక్టర్ కి సన్మానం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య కుమారి, గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు యమ్ డి ముజీబ్, పద్మావతి, సురేష్, ఉప్పెంద్రయ్య, వస్త్రం, వెంకటేశ్వరరావు, బోగ్గుల శ్రీనివాస్ రెడ్డి,అమరం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### డిప్యూటీ సీఎం సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్, ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందిని.







**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ ఖమ్మం పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మల్లు నందిని అన్నారు.మంగళవారం మధిర నియోజకవర్గం కృష్ణాపురం గ్రామంలో ముదిగొండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల – జూనియర్ కళాశాల విద్యార్థుల ఫేర్వెల్, ప్రెష్షర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు కర్నాటి రామారావు, మునుగోటి వెంకటేశ్వరరావు, దుంప వెంకటేశ్వర రెడ్డి, చక్రి, డేవిడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## నేడే మహా జననేత మందకృష్ణ మాదిగ ఖమ్మం రాక

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నేడు ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఉదయం 10:30 కు జరగనున్న ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశానికి మహా జననేత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ ఉద్యమ కార్యాచరణ ప్రకటించబోతున్నారు కనుక ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఎస్సీ వర్గీకరణ కాక,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీ హక్కులే లక్ష్యంగా పనిచేస్తున్న మహా జననేత మందకు అందరూ అండగా ఉండాలని కోరారు. ఖమ్మంలో నేడు జరగబోతున్న సమావేశానికి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళ సమస్యలపై ఫోకస్ పెట్టింది

**పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి.**

**విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు సునీతారావు మోగిలి.**



**ఖమ్మం సూర్య,ప్రతినిధి**

మహిళలకు జరుగుతున్న అన్యాయలపై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టిందని రాష్ట్ర మహిళాఅధ్యక్షురాలు సునీతారావు మోగిలి అన్నారు.ఖమ్మం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధ్యక్షురాళ్లు దొబ్బల సౌజన్య,దేవి ప్రసన్నతో కలిపి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీతారావు మాట్లాడారు.ఖమ్మం పార్లమెంట్ పరిధిలో మండల,బూత్, విలేజ్ కమిటీల స్థాయిలో జరిగే సమీక్ష మరియు నారీ,న్యాయ సమ్మేళన సమీక్ష సమావేశం కు అటెండయినట్లు ఆమె తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడలని కోరారు.రాహుల్ గాంధీ 5 సమ్మేళనలను తీసుకొచ్చినట్లు చెప్పారు.51 శాతం ఉన్న మహిళలు ఓటు బ్యాంకు ను సద్వినియోగం చేసుకునేందుకు ఎక్కడ తగ్గకుండా కొట్లాడుతున్నట్లు తెలిపారు.బిజెపి పార్టీ మహిళలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా 33 శాతం మహిళ రిజర్వేషన్ ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిందని ఆమె ఆరోపించారు.కేంద్రం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వాలు మహిళ సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు.నారీ సమ్మెలన్, న్యాయ యాత్ర మహిళలకు పెద్దపీత వేసేందుకు కృషి చేస్తోందని స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం దోచుకున్న సొమ్ముతో ఓట్లు కొనుక్కునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం పడిపోయిద్ది.పెట్టుబడులు రావని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేము వైట్ పేపర్ పెట్టి మాట్లాడుతున్నామని చెప్పారు.దోరగా బతికిన కేసీఆర్ దొంగల తిరుగుతున్నాడని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను సీఎం రేవంత్ రెడ్డి గాడిలో పెడుతున్నట్లు తెలిపారు.కవితను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. కేటీఆర్ ఉద్యమంలో ఎక్కడ ఉన్నాడని ఆమె అడిగారు.కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ,వ్యాట్ పేరుతో బాదుతోందని అన్నారు.ఉల్లి,అల్లం ధరలను కంట్రోల్ చేయలేని నిర్మల సీతారామన్ ఆమె పదవికి అర్హురాలు కాదన్నారు.మాజీ సీఎం కు సిగ్గు ఉంటే అసెంబ్లీకి రావాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 2 వందల గజాల స్థలాన్ని ఇచ్చి కాంగ్రెస్ పార్టీ గౌరవిస్తుందని చెప్పారు.ఓటుకు డబ్బు తీసుకున్న...మీ ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీకి వేయాలని ఆమె కోరారు. అలీబాబా దొంగలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం జరిగిన నారీ న్యాయ సమ్మేళనం సమీక్ష ప్రోగ్రాం లో రసాభాస చోటు చేసుకుంది.స్టేట్ ప్రెసిడెంట్ ను కలిసేందుకు వచ్చిన పొంగులేటి వర్గం మహిళ లీడర్లు జై పొంగులేటి అని నినాదాలు చేశారు.వెంటనే జిల్లా అధ్యక్షురాలు సౌజన్య జై భట్టి అంటూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు.మరొక మహిళ లీడర్ జై తుమ్మల అంటూ వర్గపోరుతో నినాదాలు చేసుకున్నారు.ఇదంతా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు సమక్షంలో చోటు చేసుకుంది.స్టేట్ ప్రెసిడెంట్ కు సమీక్ష సమావేశం సమాచారం పొంగులేటి,తుమ్మల మహిళ వర్గీయులకు సమాచారం ఇవ్వలేదని... జిల్లా అధ్యక్షురాలిపై కంప్లెయింట్ చేశారు.ఆవేశంతో జిల్లా అధ్యక్షురాలు సౌజన్య మిమ్ములను పార్టీలోకి ఎవరు ఆహ్వానించారని మహిళ లీడర్ జ్యోతిర్మయిని ప్రశ్నించడం కొసమెరుపు. వెంటనే స్టేట్ ప్రెసిడెంట్,జిల్లా ప్రెసిడెంట్ చేతిలో ఉన్న మైక్ లాక్కొని వివాదానికి ఫుల్ స్టాఫ్ పెట్టారు.

## సేవాలాల్ జయంతికి హాజరుకానున్న ఉద్యమనేత వీరభద్రం



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి20) సింగరేణిలో బుధవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ జయంతికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి పోడు ఉద్యమనేత భూక్యా వీరభద్రం హాజరుకానున్నట్లు గిరిజన సంఘంమండల అధ్యక్షకార్యదర్శులు అజ్మీర శోభన్నాయక్,బానోత్ బన్సీలాల్ లు తెలిపారు.బంజార గిరిజనులలో చైతన్యం నింపి ఐక్యతకు పాటుపడిన సంత్ సేవాలాల్ ఆదర్శపురుషుడని సేవాలాల్ జయంతిలో గిరిజన సంఘం పాల్గొంటుందన్నారు.

## సింగరేణి మండల సమస్యలపై వైరా ఎమ్మెల్యేకు వినతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి ఫిబ్రవరి 20) మండలంలోని సమస్యలను, భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీ సమస్యలపై యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షనాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద ఆయను కలిసిన గ్రామస్తులు గ్రామపంచాయతీ అభివృద్ధి పనులపై వివరించారు. కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, 30 పడకల ఆసుపత్రి, అంబులెన్స్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. భాగ్యనగర్‌తండా, సామ్యాతండా, లావుడ్యాతండాలలో మంచినీటి బోర్లు, సశ్మాన వాటికలు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్ నాయక్, లావుడియా రాజ్‌కుమార్, వాంకుడోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మతి స్థిమితం లేని వ్యక్తి పై దాడి

**దాడి చేసిన వారిపై కేసు నమోదు.**

**చట్టాన్ని చేతులోకి తీసుకునే వారిపై కేసులు**

**వీఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..చట్టాన్ని చేతులోకి తీసుకుని చట్టాన్ని అతిక్రమించే వారిని ఉపేక్షించేది లేదని వీఎం బంజర్ ఎస్సై వెంకటేష్ హెచ్చరించారు. మతిస్థిమితం లేని వ్యక్తిని చట్టాన్ని చేతిలోకి తీసుకొని విచక్షణారహితంగా దాడి చేసిన కొందరిపై వియ్యం బంజర్ ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం వీఎం బంజర సెంటర్లో చిన్నపిల్లల్ని ఎత్తుకుపోతున్నారని నెపంతో అపర చిత వ్యక్తిని మానవత్వం మరచి దారుణంగా కొట్టారు. అట్టి విషయం తెలుసుకున్న వీఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్ ఘటనాస్థలికి చేరుకుని సదరు వ్యక్తిని పిచ్చివాడిగా గుర్తించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని మతిస్థిమితం లేని వ్యక్తిని కొట్టిన వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... అనుమానస్పదంగా ఎవరైనా సంచరించినా అపరచిత వ్యక్తులు కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అపరచిత వ్యక్తులను కొట్టినా, గాయపరచినా సదరు వ్యక్తులపై నాన్ బైలాబుల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

## గ్రామ సెక్రెటరీని దూషించిన వ్యక్తి పై కేసు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం మండాల పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి కామిశెట్టి నరసింహారావు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తుండగా మండాలపాడు గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ తడకమళ్ళఅనే వ్యక్తి తనతో గొడవపడి దూషించి విధులు ఆటంకపరిచాడని యాక్టివా స్కూటీని డ్యామేజ్ చేసాడని వీఎం బంజర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ వెంకటేష్ మన్మధరావు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సమర్థవంతంగా నర్సరీలను నిర్వహించాలి.



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

సమర్ధవంతంగా నర్సరీలను నిర్వహించాలని ఏపిడి వెంకట రాజు కోరారు. మంగళవారం మండల పరిధిలోని నూకలంపాడు గ్రామంలోని నర్సరీని ఆయన పరిశీలించారు. మండలంలో ఉన్న నర్సరీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. మొక్కల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నర్సరీలను సమర్ధవంతంగా నిర్వహిస్తే తగిన ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రమేష్, ఏపీవో సిహెచ్ సూరయ్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద మహిళకు "కుట్టుమిషన్" అందుచేత




**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా సమాజంలోని ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని అందులో భాగంగానే లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మహిళలు వారి జీవనోపాధి వారే పోషించుకునే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. స్థానిక మిట్టపల్లి నాగేశ్వరరావు ఇంటి వద్ద వారి కుమారుడు మణికంఠ మీనాక్షిల పెళ్లి రోజును పురస్కరించుకొని వైరా కు చెందిన నిరుపేద మహిళ రాచకొండ మౌనికకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడినారు ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కట్ల సురేష్, శీలం పిచ్చిరెడ్డి, తాడికొండ రాము, మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ, విజయ్ ,సౌమ్య, గజ్జల నలిని బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనినారు.

## వైరా ఎస్.ఐ.ను మర్యాదపూర్వకముగా కలిసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు



**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**

వైరా ఎస్సై గా భాద్యతలు చేపట్టిన ఎ. వి. ఎస్. భాగ్యరాజ్ ను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మరియు బహుజన అభ్యుదయ సేవా సమితి,కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ కార్యాలయం లో మర్యాదపూర్వకముగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి, శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి ఆదూరి మణి మరియు బహుజన అభ్యుదయ సేవాసమితి వైస్ ప్రెసిడెంట్ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు.వారు చేస్తున్న కార్యక్రమాలను ఉద్దేశించి ఎస్సై భాగ్యరాజ్ అభినందిస్తూ మీరు చేస్తున్న కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారం అందిస్తానని వారికి తెలియజేసారు.

# పలుమార్లు వేడుకున్న మా సమస్య కనపడదా..!

## కుటుంబాన్నికి వదిలి మేము డ్యూటీలు చేస్తున్న...కనికరం లేదా...! బాణాపురం కార్యదర్శిపై అర్మీ జవాన్ అసహనం..



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**
ముదిగొండ మండలం పరిధిలో తన కుటుంబం ప్రాణాలు పోయేదాకా కార్యదర్శి పట్టించుకోరాని ఆర్మీ జవాన్ చట్టు కిషోర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై అసహనం వ్యక్తం చేశారు. మండల పరిదిలోని బాణాపురం గ్రామానికి చెందిన కిషోర్ ఉద్యోగరీత్యా డెహ్రాడూన్ లో నివాసం ఉంటున్నాడు. ఇతనకు పాప (9) బాబు (6), తల్లి బాణాపురం గ్రామంలో నివాసం ఉంటున్నారు. బాణాపురంలోని అతని ఇళ్లు ఊరు చివర ఉండడంతో రాత్రి వేళలో నిత్యం పాములు , తేళ్లు, ప్రమాదకరమైన పురుగులు నిత్యం సంచరిస్తూ ఉంటాయని, రాత్రి వేళలో కుటుంబ సృభులు బయటకు రావాలి అంటే ప్రాణాలతో చెలగాటం చేసినట్టే ఎందుకంటే ఇక్కడ వీధిలైటుపోయి సుమారు నాలుగు నెలలు అవుతున్న పట్టించుకునే నాధుడే లేడు, ప్రమాదకరంగా పాములు తిరుగుతున్నాయి. వీధిలైటు వేయమని గ్రామ కార్యదర్శికి మూడు నెలలుగా చిన్న పిల్లలు ఉన్నారు అని వేడుకుంటున్న పట్టించుకోకపోవడం చాలా బాదన కలిగిస్తుంది అన్నారు. నేను దేశం కోసం సేవలందించుకుంటూ కుటుంబానికి దూరంగా ఉంటున్న పిల్లలకు ఫోన్ చేస్తే డాడీ పాములు వస్తున్నయని అంటుంటే ఏ తండ్రి కైనా ఎలా ఉంటుందని ఒక్కసారి ఆలోచన చేయమని అధికారులను కోరారు, పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి కారణం పంచాయితీ కార్యదర్శి అన్నారు, విధుల్లో అలసత్వం వహిస్తున్న బాణాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, పంచాయతీ అధికారులు స్పందించి తమ వీధిలో వీధిలైటు ఏర్పాటు చేయాలని ఆర్మీ జవాన్ అధికారులు కోరారులి .

# పట్టుదలతో విద్యార్థులు చదవాలి

## విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

## కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ శాస్త్రి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.సత్యనారాయణ శాస్త్రి సూచించారు.మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో మంగళవారం ఫేర్వెల్ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థులు లక్ష్యం ను సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు,గ్రామస్తులకు పేరు ప్రతిష్టలు వచ్చేలా ఎదగాలని అన్నారు.




మొదటి,రెండో సంవత్సర విద్యార్థులు పోటీ పడీ నృత్యాలు చేశారు.ఆటా, పాటలతో సందడి చేశారు. ఫేర్వెల్ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు గురవయ్య, సత్యనారాయణరెడ్డి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జెన్ ప్యాక్ట్ కంపెనీకి 12 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం సూర్య బ్యూరో..**
ప్రముఖ బహుళజాతి కంపెనీ జెన్పాక్టు 12 మంది యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. వీరికి సంవత్సరానికి 3.5 లక్షల రూపాయలు వేతనంగా లభిస్తుందని ఆయన వెల్లడించారు. సదరు కంపెనీకి సంబందించిన మొదటి దశ పరీక్ష ఈ నెల 9వ తేదీన యస్.బి.ఐ.టి. కళాశాలలో జరుగగా వరంగల్లులో జరిగిన తుది పరీక్షలో విజయం సాధించిన వారు కంపెనీ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపిక అయ్యారని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోను ఈ తరహా ఉద్యోగాలు పొందేలా విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం తమ విద్యార్థులు రికార్డు స్థాయి ప్లేస్మెంట్స్ సాధించేందుకు అవసరమైన శిక్షణలు యాజమాన్యం అందిస్తుందని తెలిపారు. దీనిలో భాగంగానే ఈ విద్యా సంవత్సరంలో సుమారు 135 ప్లేస్మెంట్స్ సాధించి నట్లు పేర్కొన్నారు. దీనికి కృషి చేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్కుమార్ మాట్లాడుతూ జెన్ ప్యాక్ట్ కంపెనీ ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాల కోసం సి.యస్.సి., ఈ.సి.ఈ., ఈ. ఈ.ఈ., సివిల్, మెకానికల్ మరియు యమ్.బి.ఎ బ్రాంచ్ విద్యార్థులకు నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 232 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. వీరిలో మొదటి రెండు రౌండ్లు ఆన్లైన్ మరియు హెచ్.ఆర్. ఎగ్జామింగ్ లో జరుగగా ఇందులో 88 మంది అర్హత సాధించారని తెలిపారు. వీరు వరంగల్లులో ఉన్న కంపెనిలో తుది పరీక్ష వ్రాసి ఉద్యోగానికి అర్హత సాధించారని వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా.జె. రవీంద్రబాబు, డా.యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించండి.

## ఎమ్మెల్యేకు ప్రిన్సిపాల్ వినతి.

ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్: ఏన్కూర్ లోని బాలుర గురుకుల విద్యాలయంలో ఉన్న పలు సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలలో టాయిలెట్లు, డార్మెంటరీ, ప్రహరీ గోడ తదితర సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరి చేయాలని, ప్రిన్సిపాల్ కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. దీంతో ప్రిన్సిపాల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సిఆర్పి లచ్చిరా%శీ%. కృష్ణ ప్రసాద్ , వాసిరెడ్డి నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు పాల్గొన్నారు.



# సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం సూర్య బ్యూరో** రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సత్య సంకల్ప సేవా సంస్థ పోస్టర్ లు ఆవిష్కరించడం జరిగింది . శీనన్న చేతుల మీదుగా మా సేవా సంస్థ పోస్టర్ ఆవిష్కరించడం మాకు చాలా ఆనందంగా ఉందని సత్య సంకల్ప సేవా సంస్థ నేషనల్ ఫౌండర్ %ఆ% చైర్మన్ రెంటపల్లి మాధవి లత , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తకొండ ఉమాదేవి , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ , నేషనల్ జనరల్ సెక్రెటరీ కుప్పిరాల స్వప్న , నేషనల్ జాయింట్ సెక్రెటరీ కోల ముత్యాల అరుణ , ట్రెజర్ కొంగర నర్మదా , నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కుపిరాల విజయ్ కుమార్ , నేషనల్ కోఆర్డినేటర్ పుచ్చకాయల ప్రమీల , డిస్టిక్ కో ఆర్డినేటర్ ఉమాదేవి , భూక్య మౌనిక హర్షం వ్యక్తం చేశారు . పేద , నిరుపేద ప్రజలకు సహాయం చేయడానికి , ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించడానికి మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం మరియు పలు సేవా కార్యక్రమాలు కోసం ఈ సంస్థ ఎంతో దోహదపడుతుందన్నారు .

# మాటూరు పేట, నాగవరప్పాడు గ్రామాలలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)** డిప్యూటీ సీఎం,ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మాటూరు పేట, నాగవరప్పాడు గ్రామాలలో సీసీ రోడ్లకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదల రామారావు, నెల్లూరు రవి, మాదల రాంబాబు, తల్లపురెడ్డి నాగిరెడ్డి,తలపురెడ్డి కృష్ణారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, నిడమనూరి వంశీ,చావా వేణు,రెన్నటపల్లి కోటయ్య, మాదల నరసింహారావు, చావలి రామరాజు,లంకా రామారావు, శీలం దుర్గా రెడ్డి, పంతంగి శ్రీనివాసరావు, కొర్లగంటి మాధవరావు, చిలువేరు శాంతయ్య, దనిశెట్టి భాస్కర్, బోలెడు రాజేంద్ర,వంగర భద్రయ్య, తోట రామకృష్ణ, గొర్రెముచ్చు విజయరావ్, రెంటపల్లి శ్రీను,పాకలపాటి జాను,నెల్లూరు బాబురావు, పుట్టా పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శిక్షణకు వెళ్తున్న 158 స్టైఫండరీ పోలీసు కానిస్టేబుళ్లు..











**ఖమ్మం సూర్య ప్రతినిధి..**

పోలీస్ శాఖలో క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని కలిగి వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తెలంగాణ పోలీస్ నియామక మండలి ద్వారా ఎంపికైన వారిలో తొమ్మిది నెలల శిక్షణ కోసం పోలీస్ శిక్షణ కేంద్రాలకు వెళ్ళుతున్న 158 మంది సివిల్/ఏఆర్ స్టైఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళకు పోలీస్ ఐడెంటిఫికేషన్ కార్డు, కిట్ అ□ర్టికల్స్ ను పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు సేవలందించే రీతిలో ఇచ్చే తొమ్మిది నెలల పోలీస్ శిక్షణ కాలాన్ని చక్కని ఆవకాశంగా భావించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు.శిక్షణ ప్రారంభంలో కుటుంబ సభ్యులతో గడిపిన క్షణాలు గుర్తు చేసుకొని భావోద్వేగాలకు గురికాకుండా మానసిక బలం కలిగి వుండాలని సూచించారు. ఏదైనా సమస్య వుంటే తోటి వారితో పంచుకోవడం ద్వారా మానసిక ప్రశాంత కలిగి వుంటుందని అన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్య వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కోనేలా తొమ్మిది నెలలలో శిక్షణ పొందలన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పోలీస్ శాఖలోని వివిధ విభాగాలలో ఎంపికైన అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి శిక్షణకు వెళ్తున్న158 మందిలో 54 మంది సివిల్ ట్రైనీ కానిస్టేబుళ్ళు, 55 మంది ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. అలాగే 33 మంది మహిళ సివిల్ కానిస్టేబుళ్ళు,16 మంది మహిళా ఆర్మ్డ్ రిజర్వ్ ట్రైనీ కానిస్టేబుళ్ళు వున్నారన్నారు. వీరందరికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీతో పాటు, పిటిసి వరంగల్, సిటిసీ సైబరాబాద్, 8వ బెటాలియన్‌ల్లో తొమ్మిది నెలల శిక్షణ ఇవ్వనునట్లు తెలిపారు కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ గణేష్, ఏవో అక్తరూనీసాబేగం, %=×ఙ% లు కామరాజు , శ్రీశైలం, అప్పలనాయుడు, సిఐ అంజలి, సిఐ స్వామి, సిఐ వెంకన్న, సెక్షన్ సూపరిండెంట్ జానకి రామ్ పాల్గొన్నారు.

# ఐజెయు నేత రాంనారాయణను పరామర్శించిన తుమ్మల



**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి20**

ఇటివల బైపాస్ సర్జరి చేయించుకోని కొలుకున్న టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనానారాయణను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఖమ్మం నగరంలో బురహాన్ పురంలోని రాంనారాయణ నివాసగ్రహన్నికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు,జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాధి రవీంద్ర శేషు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు,సామినేని మురారీ,జిల్లా నాయకులు నలజాల వెంకట్రావ్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కమిటి అధ్యక్ష,కార్యదర్శులు మైసాపాపారావు,చెరుకుపల్లి శ్రీనివాసరావు, ,ప్రెస్ క్లబ్ కార్యదర్శి కురాకుల గోపి,కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు మహేందర్ ,వై మాధవరావు, జనార్ధనచారి,మేడి రమేశ్,యోగి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేశ్ రెడ్డి,శెట్టి రంగారావు ,గోరంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

# ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి తుమ్మల.



ఖమ్మం ఫిబ్రవరి 20 : రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజల నుండి వివిధ సమస్యలపై సమర్పించిన వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి గాను కాంగ్రెస్ పార్టీ , ప్రభుత్వం మంత్రిగా తాను కట్టుబడి ఉన్నామన్నారు.

# ఏసిపి తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నేతలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

ఖమ్మం రూరల్ మండల నూతన ఏసిపి తిరుపతి రెడ్డిని సత్యనారాయణపురంలోని కార్యాలయంలో సిపిఐ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసీపీని కలిసిన వారిలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ఉన్నారు.



# అనుబంధ కాలువ పై ఆగ్రహించిన రైతులు



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** ఏన్కూరులోని రైతు వేదికలో మంగళవారం సాయంత్రం సీతారామ ప్రాజెక్ట్ అనుబంధ కాలువ నిర్మాణం పై ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ అనుబంధ కాలువ సర్వే పై అసంతృప్తి,ఆగ్రహం వ్యక్తం చేశారు. వినోబా నగర్, ఇమాంనగర్, రేపల్లెవాడ, భగవాన్ నాయక్ తండ, ఏన్కూరుగ్రామాలకు చెందిన రైతులుఈ కాలువను వ్యతిరేకించారు. ఈ కాలువ నిర్మాణంపై తమకు ఉపయోగం లేదని వ్యవసాయ బోర్లతో పాటు భూమలను సైతంకోల్పోతున్నామని,రైతులు తెలిపారు. సన్న చిన్న కారు రైతులకు జీవనాధారంలేకుండా పోతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉపయోగం లేని ఈ అనుబంధ కాలువ నిర్మాణం చేపట్ట వద్దని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. దీనిపై సమగ్ర ప్రాణాలిక రూపొందించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ప్రత్యామ్నాయ మర్గాలపై ప్రణాళిక తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# సహకార సంఘం ఛైర్మన్ గా రావూరి

**-సూర్య రఘునాథపాలెం మేజర్ న్యూస్...**

రఘునాథ పాలెం మండలం,వి.వెంకటాయ పాలెం ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గా రావూరి శైదాబాబు,వైస్ చైర్మన్ గా రావెళ్ళ శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు....ఈ సదర్భంగా చైర్మన్ రావూరి సైదా బాబు రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి బోకే అందించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ప్రజలు నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని,రైతులలో మమేకం అవ్వాలని సూచించారు....

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చావా నారాయణరావు,మిక్కిలినేని నరేందర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్ల వీరేందర్,నల్లమల ఆనంద్ తదితర ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.....

